నమస్తే తెలంగాణ
రంగారెడ్డి
వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 16°
మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛ మిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను దర్శించుకున్నారు. తమ సమీపంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో జిల్లాలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయం క్యూలైన్లలో పెద్ద సంఖ్యలో భక్తులు వేచిఉన్న దృశ్యం.

– వార్తలు లోపలి పేజీల్లో..

ఆలయాల్లో భక్తుల కిటకిట

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను

వేగవంతం చేయాలి

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అధికారులతో సమీక్షలో రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



కలెక్టర్ రఘునందన్‌రావుతో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ : గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం తొలి రోజు సోమవారం కలెక్టర్ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ రాజేందర్‌రెడ్డితో కలిసి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అధికారులతో అభివృద్ధి పనులపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు, మురుగు కాల్వల నిర్మాణాలతోపాటు బీటీ రోడ్ల నిర్మాణాల పురోగతిపై చర్చించారు. ఉపాధిహామీ 10శాతం మ్యాచింగ్ నిధులతో చేపడుతున్న పనులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. రంగారెడ్డి జిల్లాలో రూ.29కోట్లు, వికారాబాద్ జిల్లాలో రూ.21కోట్ల నిధులు ఇందుకు అందుబాటులో ఉన్నాయని, పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆదేశించారు. మొయినాబాద్, చేవెళ్ల కేంద్రాల్లో సీసీ రోడ్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. సీడీపీ జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల నిధులతో చేపట్టే పనులను మిగతా 11లో..



త్వరలో ఈ-పాస్ పుస్తకాలు

- నకిలీలకు చెక్ పెట్టేందుకే.. ■ ముగిసిన రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- జిల్లాలో 4,02,865 పాస్ పుస్తకాలు
- జనవరి 26నుంచి పంపిణీ చేయాలని యోచిస్తున్న ప్రభుత్వం

11

నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఈ-పాస్ పుస్తకాలను ఇవ్వాలని నిర్ణయించింది. వాటిల్లో తప్పులు ఉండొద్దనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కూడా పూర్తయింది. దీంతో ఈ నెల 26నుంచి రైతులకు ఈ-పాస్ పుస్తకాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. జిల్లాలో 4,02,865 పాస్ పుస్తకాలు అవసరం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

– ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ

రోడ్డు ప్రమాదంలో

ఇద్దరు రైతుల దుర్మరణం

- మరో ఇద్దరికి తీవ్రగాయాలు
- హైదరాబాద్‌కు కీరదోసను తరలిస్తుండగా ప్రమాదం
- ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ వద్ద ఘటన

11



ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు బయలుదేరిన ఆ రైతులను మృత్యువు కబళించింది. నవ వసంతం ప్రారంభంలోనే వారి కుటుంబాల్లో విషాదం అలుముకుంది. ఈ ఘటన ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది.

షాద్‌నగర్
ntnews.com ntrangareddy.com

3న సావిత్రీబాయి, జ్యోతిభాపూలే విగ్రహా ఆవిష్కరణ

షాద్‌నగర్‌టౌన్ : సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మార్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రీబాయి, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలను ఆవిష్కరిస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నర్సింహులు, సభ్యుడు రవీంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శంకర్‌రాథోడ్, బూర్గుల సర్పంచ్‌సుమన హాజరై విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

24 గంటల విద్యుత్‌పై హర్షం

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: రైతుల బాగు కోసం సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడం పట్ల మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రైతు రాజు కావడం ఖాయమని, టీఆర్ఎస్ ప్రభుత్వంతో రైతు సంక్షేమం మరింత బలోపేతం కానుందని అభిప్రాయపడ్డారు. 24 గంటల విద్యుత్ సౌకర్యాన్ని రైతులు సక్రమంగా సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు.



షాద్‌నగర్: హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీర్లపల్లి శంకర్

'సావిత్రీబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలి'

కొందుర్గు: ఎమ్మార్పీ భవనంలో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే సావిత్రీ బాయిపూలే జయంతిని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్, టీపీయూఎస్, టీపీఆర్ టీయూ సంఘాల సభ్యులు కరుణాకర్, శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, ప్రేమ్‌సాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.



ఇప్పలపల్లిలో రోడ్డు మలుపు

'రోడ్డు మలుపుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి'

కేశంపేట: కేశంపేట–షాద్‌నగర్ ప్రధాన రోడ్డుపై మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఈ రోడ్డుపై కేశంపేట, వేములనర్వ, ఇప్పలపల్లి గ్రామాల పరిధిలో మలుపులు ప్రమాదకరంగా మారాయి. వాహనాలు అతి సమీపంలో వచ్చే దాక కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలబారిన పడ్డ సంఘటనలు ఉన్నాయి. ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు రోడ్డు మలుపుల్లో సూచికబోర్డులతోపాటు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

'పశువుల ఆరోగ్యంపై అశ్రద్ధ తగదు'



రైతులకు సూచనలిస్తున్న డాక్టర్ స్ఫూర్తి

కొత్తూరు: రైతులు పశువుల ఆరోగ్యంపట్ల అశ్రద్ధ వహించొద్దని ఎస్బీపల్లి సర్పంచ్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఎస్బీపల్లిలో సోమవారం పశువైద్యాధికారి స్ఫూర్తి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులు పాడిపరిశ్రమ ద్వారా ఆర్థికంగా ఎదుగవచ్చని, రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందజేస్తున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను రైతులకు డాక్టర్ స్ఫూర్తి తెలిపారు. సుమారు 335 పశువులకు టీకాలను వేసినట్లు డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నె కోటప్ప, నాయకులు కుమార్, లక్ష్మణ్, శేఖర్, సిబ్బంది నరేందర్‌గౌడ్, రవి, కృష్ణ, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రతీ తండాకు బీటీ రోడ్డు

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతీ తండాకు బీటీరోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం చౌలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దొంతికుంటతండాలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులను వెచ్చించి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి టీఎస్‌టీ నిధులు రూ.2కోట్ల20లక్షలను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఫరూఖ్‌నగర్ వెలిజర్ల గ్రామ పరిధిలోని వెంకన్నగూడతండాలో బీటీ రోడ్డు, వెలజర్ల గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. వెంకన్నగూడతండాలోని బీటీ రోడ్డు పనులను రూ.2కోట్లతో, వెలిజర్ల గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ను రూ.25లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బాబయ్య, జడ్పీటీసీ అరుణ, ఎంపీటీసీలు సయ్యద్‌ఖాలీద్, నర్సింహారెడ్డి, సురేష్‌గౌడ్, సర్పంచ్‌లు ఇద్రిస్ అహ్మద్, భారతమ్మ, బాలమణి, ఉప సర్పంచ్ కిషన్‌నాయక్, నాయకులు వెంకట్రాంరెడ్డి, పెంటయ్య, సూర్యప్రకాష్, రఘునాథ్‌యాదవ్, జమృత్‌ఖాన్, ప్రవీణ్, జనార్దన్‌రెడ్డి, రవీందర్, మధుసూదన్‌రెడ్డి, విష్ణుగౌడ్, సునీల్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, మల్లేశ్, పాపయ్య, భూపాల్‌రెడ్డి, బాలరాజు, నర్సింహులు, రామయ్య, యాదగిరి, జాంగారి రవి, కిషన్, రాము, ఆనంద్, రవి, బిక్‌నాథ్ పాల్గొన్నారు.



దొంతికుంటతండాలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

సొంత ఖర్చుతో ట్రీగార్డ్స్ ఏర్పాటు



పాఠశాలలో మొక్కలకు ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేసిన విద్యార్థులు

కేశంపేట: హరితహారంలో భాగంగా పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిరక్షించేందుకు విద్యార్థులు కంకణబద్ధులయ్యారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాటిన మొక్కలను పదో తరగతి విద్యార్థులు సొంత ఖర్చుతో ట్రీగార్డ్స్‌ను కొనుగోలు చేసి మొక్కల రక్షణకు ఏర్పాటు చేశారు. చెట్ల పెంపకంతో కలిగే లాభాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించడంతో వారు మొక్కలకు నీళ్లు పోసి సంరక్షిస్తున్నారు. పాఠశాలలో మొక్కల పట్ల విద్యార్థులు చూపిస్తున్న శ్రద్ధకు ఉపాధ్యాయులు వారిని అభినందిస్తున్నారు.

రైతుల మోముల్లో కొత్త కాంతులు

★ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌తో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

★ ప్రభుత్వానికి రుణపడి ఉంటామంటున్న అన్నదాతలు

కొందుర్గు: గత ప్రభుత్వాల హయాంలో ఎప్పుడు విద్యుత్ ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో గృహాలకు 24గంటల విద్యుత్ సరఫరా చేసింది. రైతుల సమస్యల సాధన కోసం రుణమాఫీ, పంట నష్ట పరిహారం చెల్లించిన ప్రభుత్వం.. వారికి మరింత సాయయం చేయాలనే ఉద్దేశంతో ప్రస్తుతం 24గంటలు వ్యవసాయ బోర్లు నడిచేలా త్రీ ఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేస్తున్నది. దీంతో రైతులు కొత్త సంవత్సరాన్ని ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ ఉండడంవల్ల చలికి వణుకుతూ పంటలకు నీరు అందించేవారు. ప్రస్తుతం 24గంటల విద్యుత్ సరఫరా కావడంవల్ల నిశ్చింతగా పంట పొలాలకు నీరందిస్తున్నారు. సీఎం కేసీఆర్ రైతుల అభ్యున్నతి కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయమని రైతులు పేర్కొంటున్నారు.

నిరంతర విద్యుత్ హర్షణీయం
– వడ్ల శ్రీనివాసాచారి, రైతు, గుర్రంపల్లి



ప్రభుత్వం రైతుల కోసం నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడం హర్షణీయం. నాకు రెండు ఎకరాల భూమి ఉంది. మొన్నటి వరకు రాత్రి సమయంలో వెళ్లి పంటకు నీరు పెట్టేవాణ్ని. ప్రస్తుతం నిరంతర విద్యుత్ సరఫరా చేయడం వల్ల నిశ్చింతగా నీరు అందిస్తున్నాను.

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటా
– అజ్జు, రైతు, చౌదరిగూడ



నిరంతరం విద్యుత్ సరఫరాతో సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం. ఇప్పుడు ఎక్కువ సాగు చేయవచ్చు. మాకున్న అప్పులు త్వరగా తీర్చుకుంటాం.

అందరినీ గుర్తిస్తున్న ప్రభుత్వం
– రఘునాథ్‌రెడ్డి, రైతు, ఉమ్మెంత్యాల



రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని గుర్తిస్తున్నది టీఆర్ఎస్ ప్రభుత్వం. రైతులకు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయడం దేశంలోనే మొదటిసారి కావచ్చు. రైతుల సమస్యలు తెలిసినందుకే నిరంతర విద్యుత్ అందిస్తున్నారు.

ఇబ్బందులు తప్పాయి – గోపాల్, సర్పంచ్, తుమ్మలపల్లి

రాత్రి వేళల్లో బోరుబావుల వద్దకు వెళ్లి పంటలకు నీరు అందించే ఇబ్బందులు తప్పాయి. నిరంతర విద్యుత్ వల్ల మాకు మంచే జరుగుతుంది. పంటలకు పగటి పూట నీరు అందిస్తున్నాం.



వ్యవసాయం పెరుగుతుంది – బాసు నర్సింహులు, ఎదిర



నిరంతర విద్యుత్‌తో పంటసాగు గణనీయంగా పెరుగుతుంది. మాకు దాదాపు 20 ఎకరాల భూమి వుంది. విద్యుత్ సరిగ్గా లేక పంటసాగు అంతంత మాత్రంగానే వుండేది. ఇప్పుడు పూర్తి స్థాయిలో సాగు చేస్తాం.

ఎప్పుడూ చూడలేదు
– పెద్దకుర్వ చంద్రయ్య, గుర్రంపల్లి



నేను వ్యవసాయం చేసినప్పటి నుంచి రైతుల కోసం ఇంత సహకారం అందించే ప్రభుతాన్ని నా జీవితంలో చూడలేదు. ఓట్ల కోసం మాయ మాటలు చెప్పినవారిని చూశాను.. కాని చెప్పిన మాటల కంటే ఎక్కువ పని చేస్తున్న ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తున్నాను. మాకు 24 గంటల కరెంటు ఇచ్చినందుకు సంతోషంగా ఉంది.



నిరంతర విద్యుత్‌తో నడుస్తున్న బోరుమోటారు

'ఆర్థికంగా ఎదుగాలి'



కిరాణ దుకాణాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

కొత్తూరు: అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదుగాలని ఎస్బీపల్లి సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. ఎస్బీపల్లిలో గుడుంబా నిర్వాసితులు పునరావాస పథకం ద్వారా గ్రామానికి చెందిన అంబటి అంజమ్మకు రూ.2లక్షలు మంజూరయ్యాయి. దీంతో అంజమ్మ కిరాణ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సత్యనారాయణ హాజరై ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాలవారు ఎదుగడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోటప్ప, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయం దినదినాభివృద్ధి

- కనకమామిడి వేంకటేశ్వర ఆయంలో ఎంపీ జితేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

మొయినాబాద్: కనకమామిడి గ్రామంలో వెలసిన శ్రీవారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని మహబూబ్‌నగర్ ఎంపీ ఆయుదాలపాడు జితేందర్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో వేంకటేశ్వరస్వామిని ఎంపీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా కనకమామిడి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన చిన్నషాపూర్ గ్రామానికి చెందిన బొక్క మాధవరెడ్డి ఆలయ కొండపైకి వరకు నూతనంగా నిర్మించిన మెట్లను ఆయన సతిసమేతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఆలయం అభివృద్ధి జరుగుతుందని, ఈ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొండపై ఉన్న ఆలయం వరకు మెట్లు కట్టించిన దాత మాధవరెడ్డిని ఆయన అభినందించారు. ఆయనతో పాటు సర్పంచ్ గూడురు లక్ష్మీశ్రీనివాస్, ఆలయ ధర్మకర్త కొండ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఆలయ కమిటీ కార్యదర్శి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ క్యామ పద్మనాభం, నాయకులు రాంరెడ్డి, గణేశ్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీహరి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.



ఆలయం కొండకు నిర్మించిన మెట్లను ప్రారంభిస్తున్న ఎంపీ జితేందర్‌రెడ్డి



ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ నరసింహన్

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- గవర్నర్ నరసింహన్

మంచాల: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి పాఠశాలకు, గ్రామాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్టీయూ నూతన సంవత్సర డైరీని రాజ్‌భవన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భుజంగరావు, సదానందంగౌడ్, ఆర్థిక కార్యదర్శి బీ రవి, డైరీ కన్వీనర్ వెంకటయ్య, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఏవీ సుధాకర్, కోకన్వీనర్ ఎస్ ప్రభాకర్‌రావు, నాయకులు కర్నాకర్ రెడ్డి, ప్రవీణ్, కుమార్, పరమేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగారెడ్డి ఉన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన భిక్షపతి



ఇబ్రహీంపట్నంరూరల్: మండల పరిధిలోని ఎలిమినేడుకు చెందిన ప్రముఖ సంఘసేవకుడు బజారు భిక్షపతి సావిత్రిబాయిపూలే సంక్షేమసంఘం నుంచి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు ఈనెల 3న వరంగల్‌లో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్న భిక్షపతి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ప్రజల మన్ననలు పొందుతున్నందున ఆయనను ఈ అవార్డు కింద ఎంపికచేశారు. ఈనెల 3న సావిత్రిబాయి 187వ జయంతిని పురస్కరించుకుని ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులు ఉన్నత చదువు కోసం అవసరమయ్యే సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ప్యాడ్లు ఇతరత్రా సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు.

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌పై ప్రచారం చేయాలి

- ఎంపీ నర్సయ్యగౌడ్‌కు ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆదిబట్ల: తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు సరఫరాపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఇబ్రహీంపట్నం ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్ ఎంపీని నగరంలోని ఆయన నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా నిరంతర కరెంటు సరఫరాకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతుల పొలాల్లో ఆటో స్టాస్టర్లు స్వచ్ఛందంగా తీసి వేసేందుకు వారిలో చైతన్యం తీసుకురావాలని అన్నారు.



ఎంపీ నర్సయ్యగౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్

ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

- సింగిల్‌విండో చైర్మన్ దశరథ్‌నాయక్



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు

కడ్తాల్: దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని సింగిల్‌విండో చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24 కరెంట్ సరఫరా చేయడాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో టీఆర్‌ఎస్ నాయకులు, రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయానికి అమలు చేస్తున్న కరెంట్ రైతులకు వరంలాంటిదని తెలిపారు. కరెంట్ కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్ రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, చందోజీ, పరమేశ్, లాయక్‌అలీ, పట్టణ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు తులసీ రాంనాయక్, జహంగీర్‌అలీ, నాయకులు రామకృష్ణ, భిక్షపతి, హర్యానాయక్, నరేశ్‌నాయక్, వెంకటయగౌడ్, శివయ్య, కృష్ణ, మహేశ్, వెంకటేశ్, శ్రీనివాస్, యాదయ్య, నాగార్జున్, శేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో మాడ్గుల విద్యార్థుల ప్రతిభ

మాడ్గుల: జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మాడ్గుల విద్యార్థులు జిల్లా స్థాయిలో సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో విజయం సాధించినట్లు పీఈటీ నిర్మల తెలిపారు. హైజంప్‌లో సాయికుమార్ ప్రథమ స్థానం, లాంగ్‌జంప్ లో శివకుమార్ రెండో స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. సాయికుమార్, శివకుమార్ లను సోమవారం పీఈటీ నిర్మలతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.



సాయి, శివకుమార్‌ను అభినందిస్తున్న పీఈటీ నిర్మల, ఉపాధ్యాయులు

బ్యాంకులో చోరీకి విఫల యత్నం


- నగదు, నగలు సేఫ్

- రంగంలోకి దిగిన క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్

ఆదిబట్ల: తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి దుండగులు విఫలయత్నం చేశారు. ఈ సఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నేగూడలో ఆదివారం రాత్రి జరిగింది. సీఐ గోవిందారెడ్డి కథనం ప్రకారం.. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నేగూడలో హైదరాబాద్-నాగార్జున్ సాగర్ ప్రధాన రహదారిపై తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉంది. ఈ బ్యాంకు వెనుక భాగంలోని వాచ్‌మెన్ ఉండే గది తాళాలను దొంగలు పగుల గొట్టారు. అక్కడ నుంచి వారు స్టోర్‌రూమ్ తాళం పగుల గొట్టి, లాకర్ గది గోడకు దుండగులు కన్నం పెట్టి లోపలికి ప్రవేశించారు. సేఫ్ లాకర్‌ను బద్దలు కోట్టేందుకు ప్రయత్నం చేసినా వారికి ఫలితం దక్కలేదు. క్యాష్ కౌంటర్ వద్ద కూడా వారికి ఏమీ దొరక లేదు. క్యాష్ కౌంటర్ పక్కనే, నగదు దాచి పెట్టే లాకర్ గది ఉంది. ఇది ఇనుముతో పటిష్ఠంగా ఉండడంతో వారు దీని జోలికి వెళ్లలేదు. నగుదు, నగల చోరీ కోసం దుండగులు పక్కాగా స్కెచ్ వేశారు. డిసెంబర్ 31న అందరూ సంబురాల్లో ఉండగా, బ్యాంకు దోపిడీకి పథకం రూపొందించారు. కానీ వారి పథకం విఫలమైంది. పటిష్టమైన బ్యాంకు సేఫ్ లాకర్లు ముందు దొంగల ఎత్తులు చిత్తయ్యాయి. సీసీ కెమారాల్లో ఒకరు చోరీ చేసేందకు వచ్చినట్టు కనిపిస్తున్నది. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి నలుగురి నుంచి ఐదుగురు దుండగులు చోరీకి ప్రయత్నం చేసినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. చోరీ జరిగినట్టు గుర్తించిన స్థానికులు పోలీసులకు ఉదయం సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని బ్యాంకుకు కన్నం వేసిన ప్రాంతాన్ని, బ్యాంకును పరిశీలించారు. అనంతరం సీఐ గోవిందారెడ్డి, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి విచారణ చేపట్టారు. బ్యాంకు చోరీకి దుండగులు ముందుగా రెక్కి నిర్వహించారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు



బ్యాంకుకు వేసిన కన్నాన్ని పరిశీస్తున్న సీఐ గోవిందారెడ్డి



బ్యాంకు గోడకు వేసిన కన్నం

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com



SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data ($\bar{x}$) = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data ($\bar{x}$) = $\frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data ($\bar{x}$) = $\frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) = $(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = $N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean ($\bar{x}$) = $\frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ =

$\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ =

$\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100$ = 35

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100$ = 22.85

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6


Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$



INTER SPECIAL
MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8}$ = 6.77

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-companies	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - బి12	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - బి2	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్ధపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

ఇబ్రహీంపట్నం

ntnews.com ntrangareddy.com

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా యువత పెద్ద ఎత్తున పటాకులు పేల్చారు. కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం నియోజకవర్గంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలను పలువు నాయకులు వారి నీవాసాలకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రామోజీ ఫిలింసిటీ, సంఘీ టెంపుల్, మౌంట్ ఓపెరా, సాయి బృందావనం తదితర ప్రాంతాలు జనసందోహంగా మారాయి.

– ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బృందం



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ యాచారం నాయకులు



అంధుల ఆశ్రమంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ నిరంజన్‌రెడ్డి



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, యువతులు



ఎంపీ కేశవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు



ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ పార్టీ రాయపోల్ నాయకులు



మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వీరేశ్‌కుమార్



మాజీ హోంమంత్రి సబితారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నంరూరల్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తుర్కగూడ గ్రామానికి చెందిన ఏనుగు నరేందర్‌రెడ్డికి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.1.75లక్షల చెక్కును సోమవారం నగరంలోని ఆయన నివాసంలో అందజేశారు. ఏనుగు నరేందర్‌రెడ్డి అనారోగ్యంతో ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందగా ఖర్చులు ఎక్కువవడంతో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని ఆశ్రయించి సీఎం సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.1.75లక్షలచెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు యంపల్ల నిరంజన్‌రెడ్డి, వార్డుసభ్యులు చిరంజీవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యేను కలిసిన రాయపోల్ శాలివాహన సంఘం నాయకులు

మండల పరిధిలోని రాయపోల్ గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం నాయకులు నగరంలోని ఆయన నివాసంలో కలిసి ముందుగా ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు రాయపోల్ గ్రామంలోని కుమ్మరులకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే తన నిధుల నుంచి ప్రత్యేకంగా కుమ్మరిసంఘం సంక్షేమ భవనానికి రూ.5లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పాశం అశోక్‌గౌడ్, మండలాధ్యక్షుడు దోర్నాల మల్లేశ్, కుమ్మరి సంఘం నాయకులు నర్సింహ, శ్రీనివాస్, బాలయ్య, రాజు, ఊషయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రాయపోల్ కుమ్మరి సంఘం నాయకులు

లక్ష్మీనగర్, సుందరయ్యనగర్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

- ఎంపీపీ హరిత

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ఇంజాపూర్ కట్ట కిందప్రాంతంలోని లక్ష్మీనగర్, సుందరయ్యనగర్‌లో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హయత్‌నగర్ ఎంపీపీ హరితగౌడ్ అన్నారు. సోమవారం ఆమె ఈ రెండు కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుతం లక్ష్మీనగర్, సుందరయ్యనగర్‌లో భూగర్భడ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నందున గ్రామపంచాయతీ నిధుల నుంచి భూగర్భడ్రైనేజీ పనులు ప్రారంభించారని, ఈ నిధులు సరిపోకపోతే మండల పరిషత్ నుంచి అదనంగా మరో రూ.10లక్షలు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. అలాగే సుందరయ్యనగర్‌లోని సాయిబాబా ఆలయం వరకు సీసీరోడ్డు వేయడానికి కూడా సహకరిస్తామని తెలిపారు. సుందరయ్యనగర్, లక్ష్మీనగర్‌లో ఆమె పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ కాలనీల్లో సీసీరోడ్లు, భూగర్భడ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించడానికి జిల్లా మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషితో అధిక నిధులు తీసుకురానున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబు, ఉపసర్పంచ్ ఐలయ్య, టీఆర్ఎస్ నాయకులు దన్‌రాజ్‌గౌడ్, రాజు, వార్డుసభ్యులు, గ్రామ కార్యదర్శి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సుందరయ్యనగర్ కాలనీలో పర్యటిస్తున్న ఎంపీపీ హరిత

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ హర్షణీయం

యాచారం : రైతన్నల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం ఎంతో హర్షణీయమని టీఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలారి మల్లేశ్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు అమలుచేయలేని విధానాన్ని రాష్ట్ర సీఎం కేసీఆర్ అమలు చేసి చూపించారన్నారు. నూతన సంవత్సరం కానుకగా 9గంటల ఉచిత కరెంటును 24గంటలకు పెంచడం చరిత్రలో నిలిచిపోనుందన్నారు. రాష్ట్రంలోని రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉన్నారన్నారు. 24గంటల ఉచిత కరెంటు సరఫరాతో దాదాపుగా రైతుల కష్టాలు తొలిగిపోనున్నాయన్నారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించి 24గంటల విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని కోరారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. మండలంలో రైతులెదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చొరువతో పరిష్కరించడానికి కృషిచేస్తామని ఆయన తెలిపారు.

భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఆదిబట్ల: భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో సోమవారం అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప పడిని ఎమ్మెల్యే వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తితో చేపట్టే అయ్యప్ప దీక్షలు సర్వరోగ నివారిణిగా పని చేస్తాయని చెప్పారు. భక్తి భావంతో పాటు, సైన్స్ పరంగా కూడా ఆరోగ్యానికి అయ్యప్ప దీక్షలు ఎంతో మంచివని చెప్పారు. గ్రామాల్లో కూడా నేడు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా చేపట్టడం సంతోషకరమని అన్నారు. నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి జరగాలని, ప్రజలు సుఖసంతోషలతో ఉండాలని దేవున్ని ప్రార్థించానని ఆయన పేర్కొన్నారు. అలాగే టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుట్టి యాదమ్మ, ఎంపీటీసీ మంచిరెడ్డి సదృష, టీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బుట్టి రాములు, ఉప సర్పంచ్ మేడ్చెల్ రాంరెడ్డి, నాయకులు, నరసింహ, వెంకట్‌రెడ్డి, గడ్డం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




అయ్యప్ప పడి వెలిగిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి



షాబాద్: మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఆంజనేయులు

ఆంగ్ల నూతన సంవత్సరానికి వ్యతిరేకం కాదు

★ చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్



మొయినాబాద్: ఆంగ్ల నూతన సంవత్సరానికి వ్యతిరేకం కాదని.. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని జరుపుకోవద్దని ఎక్కడా చెప్పలేదని చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి ఎంవీ రంగరాజన్ అన్నారు. సోమవారం చిలుకూరు బాలాజీ ఆలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అని చెప్పుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. కొందరు తన మాటలను వక్రీకరించి లేనిపోని అపోహలు సృష్టించి రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. హిందూ ధర్మం ప్రకారం నూతన సంవత్సరం ఉగాది నుంచి ప్రారంభమవుతుందని, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం ఆలయ పూజారిగా తన విధి అని తెలిపారు.

జనవాడ ఎంపీటీసీ అభ్యర్థిత్వానికి మల్లేశ్‌గౌడ్ నామినేషన్



శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి జగన్‌రెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న మల్లేశ్‌గౌడ్

శంకర్‌పల్లి: జనవాడలో జరిగే ఎంపీటీసీ బై ఎలక్షన్ కోసం ఆ గ్రామానికి చెందిన ఎల్.మల్లేశ్‌గౌడ్ సోమవారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్‌ను ఎన్నికల అధికారి జగన్‌రెడ్డికి అందజేశారు. స్థానిక లక్ష్మీ టాకీస్ నుంచి బ్యాండ్ మేళాలతో పటాకులు కాలుస్తూ ఊరేగింపుగా మండల పరిషత్ కార్యాలయానికి కార్యకర్తలతో నామినేషన్ వేయడానికి చేరుకున్నారు. ఈ నెల 11న జనవాడ ఎంపీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు అశోక్ కుమార్, రవీందర్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీధర్, మాణిక్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మల్లేష్‌యాదవ్, టీపీసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, శంకర్‌పల్లి ఉపసర్పంచ్ సంతోష్‌కుమార్, వార్డు సభ్యుడు మధు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్‌కన్నా, మాజీ ఎంపీపీలు సత్యనారాయణ, నర్సింహ, నాయకులు ఐలయ్య, కృష్ణ, నర్సింహ, నర్సింహ, వెంకటేష్, అశోక్, యాదయ్య, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీటీసీ బై ఎలక్షన్‌లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లేష్‌గౌడ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం అభ్యర్థి నామినేషన్ వేసిన అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.

'నిషా'చరులపై

ట్రాఫిక్ పోలీసుల కొరడా

★ డ్రంక్‌అండ్‌డ్రైవ్‌పై దృష్టి సారింపు
★ రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ పరిధిలో మూడేండ్లలో 4,282 కేసులు నమోదు
★ 590మంది మందుబాబులు జైలుపాలు
★ రూ. 38.22 లక్షల జరిమానా



సరదా.. వ్యసనం.. వ్యక్తిగత సమస్యలు.. మానసిక ఒత్తిడి.. కారణమేదైనాగాని ఉపశమనం పొందేందుకు కొందరు మద్యం తాగడం పరిపాటిగా మారింది. మత్తు ఎక్కువై అదే మైకంలో వాహనాలు నడిపిస్తున్నారు. దీంతో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఎక్కువగా యువత ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నారు. దీనికితోడు రాత్రి సమయాల్లో మద్యం తాగి అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీన్ని అరికట్టేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో డ్రంక్‌అండ్‌డ్రైవ్ నిర్వహించి బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తున్నారు. మోతాదు మించితే చాలు జరిమానా విధిస్తున్నారు. కొందరిని జైలుకు పంపుతున్నారు.

మొయినాబాద్: రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ పరిధిలోకి మొయినాబాద్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లు(లా అండ్ ఆర్డర్ పోలీసుస్టేషన్‌లు) వస్తాయి. గత మూడేండ్ల నుంచి రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్‌అండ్‌డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సాయంత్రం సమయంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 35శాతానికి పైగా ఆల్కహాల్ ఉన్న 'నిషా'చరులపై పోలీసులు కేసు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేస్తున్నారు. గత మూడేండ్లలో 4,282 కేసులు నమోదు చేశారు. బ్రీత్ ఎనలైజర్ ద్వారా వాహనదారుడు మద్యం తాగిన విషయాన్ని గుర్తిస్తున్నారు. మద్యంబాబులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారు. కేసులు నమోదైనవారిలో 590 మందికి జైలు శిక్ష విధించారు.

ఇలా గుర్తింపు... జరిమానా... జైలు

* పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లోని పోలీసులు బ్రీత్ ఎనలైజర్‌ను వాహన చోదకుడి నోటి ముందు పెట్టి శ్వాస వదులుమంటారు. శ్వాస వదిలిన వ్యక్తి మద్యం తాగి ఉన్నట్లయితే ఆ యంత్రంలో ఆల్కహాల్ శాతం నమోదవుతుంది.
* తక్కువ మోతాదు(బీరు లేదా 15ఎంఎల్ మద్యం) సేవిస్తే 30 శాతంగా చూపిస్తుంది.
* ఎక్కువ మోతాదులో మద్యం తాగినట్లయితే 60 శాతం నుంచి 120 శాతం వరకు ఆల్కహాలు శరీరంలో ఉన్నట్లు యంత్రంలో చూపిస్తుంది.
* శ్వాస వదిలినప్పుడు యంత్రంలో కనీసం 35 శాతం కంటే ఎక్కువ ఆల్కహాల్ ఉన్నట్లు నమోదైతే అతడిపై కేసు నమోదు చేస్తారు.
* శ్వాస పరీక్షల సమయం, ఎంత శాతం ఆల్కహాలు ఉందనే విషయాన్ని శ్వాస యంత్రం నుంచి రసీదు బయటకు వస్తుంది. ఈమేరకు కేసు నమోదు చేసిన తర్వాత వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. వాహనదారుడిని మరుసటి రోజు న్యాయస్థానంలో హాజరుపరుస్తారు.
* మద్యం తాగి వాహనం నడిపితే 185(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేయడమే కాకుండా వాహనాలు సీజ్ చేస్తున్నారు. పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేస్తుండగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.2వేల నుంచి రూ.5వేల వరకు జరిమానా విధిస్తారు. కొన్ని సమయాల్లో జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా విధిస్తుంటారు.

రోడ్డు ప్రమాదాల నివారణకే...

వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపటంతోనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వ సర్వేలో తేలడంతో ప్రమాదాలను నివారించడానికి పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. సాయంత్రం సమయంలో 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు డ్రంక్‌అండ్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలను నడుపటంతో ఎంతో మంది విలువైన ప్రాణాలను కోల్పోవడంతో పాటు తమ కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారు. కొందరు ప్రమాదాలకు గురై కాళ్లు, చేతులు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్నారు. 2015లో 769 మందిపై కేసులు నమోదుకాగా ఇద్దరు జైలుపాలయ్యారు. 2016లో 1320 కేసులు నమోదుకాగా 38 మంది జైలుపాలయ్యారు. 2017లో 2113 మందిపై కేసులు నమోదు కాగా 550 మంది జైలు శిక్ష అనుభవించారు. ప్రతీ ఏడాది కేసులు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వాహన చోదకుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పోలీసులు ప్రతీ వారానికి ఒక్కోసారి ఒక్కో ఏరియాలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడంతో నిషాచరుల బాగోతం బయటపడుతుంది.

రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం

– అశోక్, సీఐ, రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్



ప్రధానంగా మద్యం తాగి వాహనాలు అతివేగంగా నడపటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికే డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నాం. మద్యం మత్తులో వారు ప్రమాదాలకు గురవడమే కాకుండా అమాయకుల అవయవాలు, ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారు. ఈ పరీక్షల్లో ఆల్కహాల్ శాతం ఎక్కువగా ఉంటే కఠిన శిక్షలుంటాయి.

మూడేండ్లలో నమోదైన కేసులు

సంవత్సరం	కేసులు	జరిమానా(లక్షలు)	జైలు
2015	769	రూ.8,26,000	2
2016	1320	రూ. 11, 59,900	38
2017	2113	రూ.18, 41,230	550

'నూతన' సంబురాలు

షాబాద్: కొత్త ఏడాదికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. 2017 ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి యువత కేరింతలతో వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాది 2018కి స్వాగతం పలికారు. షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ, నాగరగూడ, సర్దార్‌నగర్, నరెడ్లగూడ, హైతాబాద్, సోలీపేట్, సీతారాంపూర్, చందనవెల్లి, పోతుగల్, మల్లారెడ్డిగూడ తదితర గ్రామాల్లో యువకులు రాత్రి 12గంటలకు పటాకులు కాల్చి కేక్ కట్ చేశారు. బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డి, జడ్పీటీసీ జడల లక్ష్మి, ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూర్ నర్సింగ్‌రావు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు



వేడుకల్లో యూత్ సభ్యులు

పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి : పశువైద్యాధికారి కార్తీక్



తిమ్మారెడ్డిగూడలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న సర్పంచ్ మల్లేశ్, వైద్య సిబ్బంది

షాబాద్: రైతులు పశువుల ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలని షాబాద్ మండల పశువైద్యాధికారి కార్తీక్ అన్నారు. సోమవారం తిమ్మారెడ్డిగూడ గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూగ జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధులపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులు అనారోగ్యానికి గురైన వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దూరు మల్లేష్, ఎంపీటీసీ పాండుయాదవ్, వైద్యసిబ్బంది శ్రీను, సంపత్, విజయ్, నరేష్ ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

★ ఆర్డీఓ వెంకటేశ్వర్లు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆర్డీఓ వెంకటేశ్వర్లు దంపతులు

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆర్డీఓ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాగరగూడ శ్రీకృష్ణ ఆలయంలో కుటుంబసభ్యులతో కలిసి ఆర్డీఓ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. ఉదయం నుంచి నాగరగూడ శ్రీకృష్ణ ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి సర్పంచ్ ఈదుల ఈశ్వరమ్మ, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఈదుల నర్సింహులుగౌడ్, ఆలయ నిర్వహకుడు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

★ ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మి

షాబాద్: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని షాబాద్ ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి, జడ్పీటీసీ జడల లక్ష్మి అన్నారు. సోమవారం షాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ... పేదల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. గొల్ల, కుర్మల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణలో ఇంకా 20 ఏళ్ల దాకా టీఆర్ఎస్ అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామన్నారు. బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.



ట్యాంక్‌బండ్‌పై యువతీయువకుల కేరింత



విరబూసిన నవ వసంతం!

ఆలయాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ.. కిక్కిరిసిన పర్యాటక ప్రాంతాలు



లుంబినీపార్కులో జలకాలాటలు



సాగర్‌లో పర్యాటకుల బోటు షికారు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : పాత ఏడాదికి వీడ్కోలు పలికిన నగరం నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. ఆదివారం అర్ధరాత్రి ఆట పాటలు, తీపిమాటలతో మొదలైన సందడి సోమవారమంతా కొనసాగింది.పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుదినం కావడంతో నగరంలో పర్యాటక ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. సినిమాహాళ్లు, మాల్స్ సైతం సందడిగా మారాయి. లుంబినీ పార్కు, ఎన్‌టీఆర్ గార్డెన్, నెక్లెస్ రోడ్, హుస్సేన్‌సాగర్, జలవిహార్, సంజీవయ్య పార్కు, చార్మినార్, గోల్కొండ, సాలార్జంగ్ మ్యూజియం తదితర పర్యాటక ప్రాంతాలు జన సందోహంతో నిండిపోయాయి. కుటుంబ సమేతంగా ఉద్యానవనాలకు చేరి వనభోజనాలతో నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకున్నారు.



మదాపూర్ హెచ్‌సీజీ మైదానంలో..



నెక్లెస్‌రోడ్‌లో..



రెడ్డిహాస్టల్‌లో యువతి సందడి



చిల్కూర్ బాలాజీ దేవాలయానికి పోటెత్తిన భక్తులు






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



బల్దియా కమిషనర్ జనార్దన్‌రెడ్డి



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

నవ వసంతానికి ఘన స్వాగతం

- ఆటపాటలతో ధూంధాం చేసిన యువత
- పెట్రోలింగ్ ముమ్మరం చేసిన పోలీసులు

ఆమనగల్లు, నమస్తే తెలంగాణ/కడ్తాల్/తలకొండపల్లి/మాడ్గుల: గత సంవత్సర జ్ఞాపకాలను తీపి గుర్తులుగా మనస్సులో ముద్రించుకొని నూతన ఏడాది 2018కి ఆమనగల్లు బ్లాక్ మండలాలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. యువతీ యువకుల తీన్‌మార్ డ్యాన్సులు, నృత్యాలు, కేరింతలతో ప్రతి పల్లె, పట్టణం తేడా లేకుండా ఆటపాటలతో ధూంధాం చేసుకున్నారు. దోస్తులతో మిత్రబృందాలు కలిసి వేడుకలు జరుపుకోగా మరికొందరు బంధు మిత్రులు, కుటుంబ సభ్యులతో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. పాత ఏడాదికి బైబైలు చెబుతూ కొత్త ఏడాదికి స్వాగతం అంటూ చిన్నారులు, మహిళలు, యువకులు కేక్‌లు కట్ చేసి పటాకులు కాల్చారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో రాత్రి నుంచి తెల్లవారుజాము దాకా యువత, చిన్నారులు ఎంజాయ్ చేశారు. కొత్తేడాదికి స్వాగతం అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచి ఎక్కడ చూసిన ఆడవాళ్ల తమ ఇంటి వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

అర్ధరాత్రి వరకు పోలీసుల గస్తీ

నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునేందుకు తావు లేకుండా పోలీసులు ఉన్నతాధికారులు ఆదేశానుసారం సీఐ రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో పలు వాహనాలతో పెట్రోలింగ్ నిర్వహించారు. అక్కడక్కడ యువతను హెచ్చరిస్తూ.. మరో దగ్గర యువకులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు తమ సిబ్బందితో కలిసి తెల్లవారే వరకు పెట్రోలింగ్ నిర్వహించారు.

కడ్తాల్ మండలంలో ఎస్‌హెచ్‌వో సుందరయ్య ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నూతన ఏడాదంతా తమకు మంచి జరుగాలని తాము అనుకున్న కోరికలు నేరవాలని భక్తులు ఆయా ఆలయాల్లో తమ మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలోని వేంకటేశ్వర, ఆంజనేయ, అయ్యప్ప ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

రోగులకు పండ్లు పంపిణీ

ఆమనగల్లు సర్కారు దవాఖాన ఆవరణలో సోమవారం నేనుసైతం సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. నూతన ఏడాదిని పురస్కరించుకొని తమ సంస్థ తరుపునా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకుడు రవి తెలిపారు. దవాఖాన వైద్య సిబ్బందితో కలిసి రోగులకు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజిక సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాతలు సహకరిస్తే మరిన్ని సామాజిక సేవలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు లీలావతి, సిబ్బంది ఇంద్ర, వేణు, నవాజ్, సేవా సంస్థ సభ్యులు వితాయిపలి రమేశ్, వెంకటయ్య, బాబా, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: పట్టణంలో కేక్ కట్ చేస్తున్న యువకులు



ఆమనగల్లు సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నేనుసైతం సామాజిక సేవా సంస్థ నిర్వాహకుడు రవి



తలకొండపల్లిలో ముగ్గు వేస్తున్న యువతి



మాడ్గుల: అప్పారెడ్డిపల్లిలో ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న యువతి



ఆమనగల్లు: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, మహిళలు



ఆమనగల్లులో సీఐ రామలింగారెడ్డిని సన్మానిస్తున్న యువజన సంఘాల నాయకులు

సీఐ రామలింగారెడ్డికి సన్మానం

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం సీఐ రామలింగారెడ్డికి పట్టణ యువజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఆమనగల్లు ఏఎస్‌ఐగా ఏడాదిన్నరగా విధులు నిర్వహిస్తున్న రామలింగారెడ్డి ఇటీవల సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. దీంతో ఆమనగల్లు పట్టణానికి చెందిన పలువురు యువజన సంఘాల నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కృష్ణయాదవ్, సురేశ్‌నాయక్, శ్రీకాంత్, అలీం, నాజర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం కడ్తాల్, ఆమనగల్లు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీక్యానాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుయు లక్ష్మీనర్సింహారెడ్డి ఉన్నారు.

– కడ్తాల్

భక్తులతో కిటకిటలాడిన మైసమ్మ ఆలయం

- అమ్మవారికి ప్రత్యేక పూజలు

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవతను సోమవారం భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. నిరుడు లాగే ఈ యేడు కుడా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, తమ తమ వ్యాపారాలు అభివృద్ధి చెందాలని భక్తులు అమ్మవారిని కోరికలు కోరుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఆలయ ట్రస్టీ శిరోలీ, ఈఓ స్నేహలత, వివిధ పార్టీల నాయకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు ఉన్నారు.



మైసమ్మ ఆలయంలో అమ్మవారి దర్శనానికి క్యూలో వెళ్తున్న భక్తులు

శిథిలావస్థలో ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు

- భయాందోళనలో ప్రజలు

మాడ్గుల: ప్రభుత్వం నిధులు ఇస్తున్నా.. కాంట్రాక్టర్లు ఇష్టానుసారం పనులను చేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని పలుగ్రామాల్లో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. కంచె లేకుండా ట్రాన్స్ ఫార్మర్లు ఉండటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆయా ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా అందుగుల గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కూలడానికి సిద్ధంగా ఉన్న దిమ్మెపై ఉండగా.., అప్పారెడ్డిపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేక పోవడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని అక్కడి స్థానికులు భయపడుతున్నారు. ఇటీవల కుభ్యతండాలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతువాతపడింది. ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినపుడు చిన్న చిన్న దిమ్మెలపై పెట్టడం, వాటికి చుట్టూరా కంచె ఏర్పాటు చేయకపోవడంతో మూగజీవాలు గోడలకు రాసుకునే స్వభావం వల్ల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురవుతున్నాయి. గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెల నిర్మాణంలో తగు చర్యలు తీసుకోవాలని, రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ట్రాన్స్‌కో అధికారులను కోరుతున్నారు.



అప్పారెడ్డిపల్లిలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్



అందుగులలో శిథిలావస్థలోని దిమ్మెపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

త్వరలో ఈ-పాస్ పుస్తకాలు

- నకిలీలకు చెక్ పెట్టేందుకే..
- ముగిసిన రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- జిల్లాలో 4,02,865 పాస్ పుస్తకాలు
- జనవరి 26నుంచి పంపిణీ చేయాలని యోచిస్తున్న ప్రభుత్వం



శేరిగూడలో భూ రికార్డుల ప్రక్షాళనలో రైతుల వివరాలు తెలుసుకుంటున్న ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, కలెక్టర్ రఘునందన్‌రావు(ఫైల్)

ఇబ్రహీంపట్నం, నమస్తే తెలంగాణ: పట్టాదారు పాస్ పుస్తకాలు పొందాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. దీంతో పాస్ పుస్తకాల జారీలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. కాగా, రైతులకు రుణమాఫీ అమలు క్రమంలో ఆధార్ అనుసంధానంతో నకిలీ పాస్ పుస్తకాలు వెలుగుచూశాయి. దీంతో అక్రమాలకు పూర్తిస్థాయిలో కళ్లెం వేసేందుకు ప్రస్తుతం ఉన్న సాధారణ పుస్తకాల స్థానంలో ఈ-పాస్ పుస్తకాలను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో ఎంత మందికి పాస్ పుస్తకాలున్నాయి. అందులో నకిలీవి.. అసలువి ఎన్ని అనే దానిపై కసరత్తు ప్రారంభించారు. ఈ-పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించడంతో కొంత కాలంగా కొత్త పాస్ పుస్తకాల జారీని నిలిపివేశారు. జనవరి 26నుంచి అందరికీ ఈ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. కాగా, రికార్డుల ప్రక్షాళన సందర్భంగా నిజమైన రైతులను గుర్తించిన అధికారులు.. వారికి 1బీలను అందజేశారు. పట్టాదారాలకు ఏమైనా అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో సరిచేస్తున్నారు. భూములు కొనుగోలు చేసిన వారికి 15 రోజుల్లో మ్యుటేషన్ చేసేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలాఉండగా, వ్యవసాయ భూములకు సంబంధించిన సర్వాధికారాలు తహసీల్దార్లకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లాలో 4లక్షల పాస్ పుస్తకాలు..

జిల్లాలోని 27 మండలాల్లో 12,16,654 ఎకరాల భూమి ఉండగా, 4,02,865 పాస్‌పుస్తకాలున్నాయి. ఇందులో కొన్ని నకిలీవి కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ పుస్తకాలను అరికట్టేందుకు ఈ-పాస్ పుస్తకాలను ఆచరణలోకి తీసుకురానున్నారు. నిజమైన పట్టాదారులను గుర్తించి ఈ-పాస్ పుస్తకాలు జారీ చేయనున్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడుల కోసం ఇవ్వనున్న నగదును కూడా వీటి ఆధారంగానే ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే, ఈ-పాస్ పుస్తకాల ద్వారా ప్రభుత్వ భూములను కూడా పరిరక్షించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకునే అవకాశముంది. ఈ మేరకు సర్కారు భూములకు నోడల్ నెంబర్లు కేటాయించాలని ఇప్పటికే నిర్ణయించింది. దీంతో ఆరు డిజిట్లతో కూడిన వేర్వేరు నెంబర్లను కేటాయించనున్నారు. ఫలితంగా ఆక్రమణలకు, దొంగ రిజిస్ట్రేషన్లకు చెక్ పడనుంది.

త్వరలో ఎలక్ట్రానిక్ పాస్ పుస్తకాలు

భూ యజమానులకు ఇప్పటివరకు మ్యానువల్ పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు ఇస్తున్నారు. దీంతో నకిలీ పుస్తకాలు పుట్టుకొచ్చి అక్రమాలు జరుగుతున్నాయి. పాస్ పుస్తకాల్లో భూ విస్తీర్ణం ట్యాంపరింగ్ అవుతున్నది. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో తప్పుడు వివరాలు నమోదవుతున్నాయి. పైగా భూములు కొన్నవారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్ పొందాలంటే నెలల తరబడి సమయం పడుతుంది. దీనిపై ప్రక్షాళన చేపట్టిన ప్రభుత్వం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు తహసీల్దార్ కార్యాలయంలోనే చేపట్టాలని నిర్ణయించింది. పాస్ పుస్తకాల్లో తప్పులకు తావులేకుండా చేసేందుకు భూ యజమానులకు ఎలక్ట్రానిక్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ-పాస్ పుస్తకాల్లో ట్యాంపరింగ్‌కు అవకాశముండదని అధికారులు పేర్కొంటున్నారు.

పాస్ పుస్తకాల తాకట్టు లేకుండా రుణాలు..

రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టాదారు పాస్ పుస్తకాల తాకట్టు లేకుండానే బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నారు. వెబ్‌లాండ్‌లోని 1బీ సమాచారం ఆధారంగా రైతులకు నేరుగా రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై త్వరలో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు తెలిసింది.

జనవరిలో ఈ-పాస్ పుస్తకాలు
- మధుకర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ



పట్టాదారు పాస్ పుస్తకాల్లో అక్రమాలకు తావులేకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ-పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించింది. భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిన నేపథ్యంలో ఈ నెలలోనే రైతులకు నేరుగా ఈ-పాస్ పుస్తకాలు అందించాలని కసరత్తు చేస్తున్నారు. కొత్త పుస్తకాల ఆధారంగానే రైతులకు పెట్టుబడి సాయం అందించే అవకాశాలున్నాయి. ఈ-పాస్ పుస్తకాలతో నకిలీ పుస్తకాల దందాకు, అక్రమాలకు తెర పడనుంది.

మండలాల వారీగా కావాల్సిన పాస్ పుస్తకాలు

మండలం	పాస్ పుస్తకాలు
అబ్దుల్లాపూర్‌మెట్	15,364
కడ్తాల్	13,867
కందుకూరు	18,984
కేశంపేట్	2,071
కొందుర్గు	11,855
కొత్తూరు	8,674
మాడ్గుల	23,636
మహేశ్వరం	20,062
మంచాల	12,284
మొయినాబాద్	19,283
నందిగామ	11,178
ఆమనగల్లు	11,288
రాజేంద్రనగర్	3,272
సరూర్‌నగర్	1,926
షాబాద్	24,481
శంషాబాద్	16,834
శంకర్‌పల్లి	24,478
శేరిలింగంపల్లి	5,355
తలకొండపల్లి	20,225
యాచారం	16,464
బాలాపూర్	6,548
చేవెళ్ల	23,988
చౌదరిగూడ	11,868
ఫారుఖ్‌నగర్	29,485
గండిపేట	6,556
హయత్‌నగర్	1,125
ఇబ్రహీంపట్నం	23,732

రోడ్డు ప్రమాదంలో
ఇద్దరు రైతుల దుర్మరణం



మృతిచెందిన రైతులు ముత్తయ్య, పర్వతాలు

ఆమనగల్లు, నమస్తే తెలంగాణ : ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతిచెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుట్టలపల్లి గ్రామానికి చెందిన రైతు ముత్తయ్య తన పొలంలో పండిన కీరదోసను, పక్క గ్రామమైన తాళ్లపల్లికి చెందిన కంచె పర్వతాలుతో కలిసి ఆదివారం రాత్రి హైదరాబాద్ మార్కెట్‌కు బొలేరో వాహనంలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ సమీపంలో హైదరాబాద్ నుంచి ఆమనగల్లు వైపు వేగంగా వచ్చిన టాటాజెనాక్ వాహనం బొలేరోను ఢీకొట్టింది. దీంతో బొలేరో క్యాబిన్‌లో ఇరుక్కుని తీవ్రగాయాలైన రైతులు ముత్తయ్య, పర్వతాలు అక్కడికక్కడే మృతిచెందారు. ఇరు వాహనాల డ్రైవర్లు డేరంగుల రవి, సాయిలు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్, ఆమనగల్లు, కడ్తాల్ ఎస్ఐలు రామలింగారెడ్డి, సుందరయ్య, పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి క్యాబిన్‌లో ఇరుక్కున్న వారిని బయటకు తీశారు. క్షతగాత్రులను ఆమనగల్లు దవాఖానకు తరలించారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేవాలను కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించిచారు. సోమవారం ఉదయం రైతు ముత్తయ్య భార్య మాసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అధికారులతో మంత్రి మహేందర్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తండాల రోడ్లు, ప్రధాన నిర్మాణాల మీద దృష్టి సారించాలన్నారు. ఉపాధిహామీ నిధులతో చేపట్టే పనులపై పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. మంత్రితో సమావేశమైన అధికారులు అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డితో అభివృద్ధి పనుల గురించి చర్చించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈలు హన్మంత్‌రావు, రమేశ్‌బాబు, మోహన్‌రావు, సురేష్‌చంద్రారెడ్డి, ఉపాధిహామీ పీడీలు జాన్సన్, ప్రశాంత్ ఉన్నారు.



మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి కీసరగుట్ట వేదపండితుల ఆశీర్వాదం

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్
మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

ప్రైవేట్ మాల్స్‌లో అక్రమంగా పార్కింగ్ ఫీజు వసూళ్లు

- నిత్యం వాహనదారులు, సిబ్బందికి ఘర్షణలు - మాకేం సంబంధం లేదంటున్న జీహెచ్ఎంసీ అధికారులు



బేగంపేట : సికింద్రాబాద్, బేగంపేట జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, వ్యాపార, వాణిజ్య కేంద్రాలలో ఇప్పటికీ అక్రమంగా వాహన దారుల నుండి పార్కింగ్ ఫీజు వసూల్ చేస్తున్నారు. అధికారులు పలుమార్లు మాల్స్ యాజమాన్యాలను హెచ్చరించినా వారిలో మార్పు రావడం లేదు. వ్యాపార కేంద్రాలలో ఆయా దుకాణదారులు షాపింగ్‌కు వచ్చే వినియోగదారుల వాహనాలకు పార్కింగ్ వసతి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఆయా మాల్స్, వ్యాపార కేంద్రాలలో యజమానులు తమ భవన సెల్లార్‌లను, భవనాల చుట్టూ ఉన్న పార్కింగ్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు సంవత్సరంకు ఇంతా అంటూ మాట్లాడుకోని లీజ్‌లకు ఇస్తున్నారు. లీజ్ తీసుకున్న వారు ఈ స్థలాలలో వాహనాలను పార్కింగ్ చేసిన వారి వద్ద నుండి గంటకో రేట్ ఫిక్స్ చేసి అక్రమంగా పార్కింగ్ ఫీజ్ వసూల్ చేస్తున్నారు. ఈ విషయాలపై అధికారులను, యజమానులను ప్రశ్నిస్తే తమకు ఎలాంటి సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. దీంతో వాహనదారులు తమ బాధలను ఎవరికి చెప్పాలో తెలియక వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగర వ్యాప్తంగా వినియోగదారులు తమకు కావలసిన చోట అవసరమైన దుకాణాలను సందర్శిస్తుంటారు. ఆయా దుకాణ దారులు తమ వ్యాపార కేంద్రానికి వచ్చే వారి వినియెగదారుల వాహనాలకు పార్కింగ్ వసతి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ నగరంలో వ్యాపార కేంద్రాలలో పార్కింగ్ వసతి ఏర్పాటు చేయకుండానే వ్యాపారస్థులు వ్యాపారాలు సాగిస్తున్నారు. ఆయా వ్యాపార సముదాయాల్లో ఉన్న స్థలాల్లో సెల్లార్‌లను కూడా వ్యాపారాలకు వినియోగిస్తున్నారు. చుట్టు ఉన్న ప్రదేశాలను ప్రైవేట్ వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చి వారి వద్ద బల్క్‌గా నగదు తీసుకుంటున్నారు. లీజ్‌కు తీసుకున్న వారు సంవత్సరం పాటు ఆ స్థలంలోపార్కింగ్‌లు ఏర్పాటు చేసి వాహనదారుల నుండి అక్రమంగా పార్కింగ్ ఫీజు వసూల్ చేస్తున్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలోని సికింద్రాబాద్ షెనాయ్ ట్రేడ్ సెంటర్(సీటీసీ), నవకేతన్, సూర్య కాంప్లెక్స్, మినర్వా, మినర్వా గ్రాండ్, స్వప్నలోక్, సూర్యటవర్స్, కిమ్స్ దవాఖాన, బేగంపేటలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్ర భవనం లాంటి ప్రధాన వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో వాహనాదారుల నుండి గంటకు రూ.10,20 చొప్పున పార్కింగ్ ఫీజు వసూల్ చేస్తున్నారు. ఇక్కడ కూడా ప్రతిరోజు వాహనదారులకు , పార్కింగ్ నిర్వహించే వారికి ఘర్షణలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు వ్యాపార వాణిజ్య కేంద్రాలలో సాగుతున్న అక్రమ పార్కింగ్ ఫీజులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.



CHENOY TRADE CENTRE
Shop Owners/Occupants Welfare Asson,
Parklane, Secunderabad.
SCOOTER PARKING
Two Wheeler Parking
₹.10-00
No 58401
Vehicle No. ....
Duration 2 hrs only after 2hrs Extra Charged Mgt. is not responsible for loss or theft of vehicle Mgt. is not responsible for petrol and Extra fitting PARKING FEE FOR SPACE PROVISION ONLY

శబరిమలై రైళ్లలో రిజర్వేషన్‌లు ఫుల్

▪ ఇబ్బందులు పడుతున్న భక్తులు ▪ తత్కాల్ టికెట్‌లపై దృష్టి

అబిడ్స్ నమస్తే తెలంగాణ: డిసెంబర్ మాసం నుంచి జనవరి నెల వరకు అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తులు శబరిమలైలో అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్తారు. శబరిమలైకి వెళ్లడానికి నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి శబరి ఎక్స్‌ప్రెస్ బయలు దేరుతుంది. శబరి ఎక్స్‌ప్రెస్ ద్వారా బయలు దేరేందుకు రిజ ర్వేషన్‌లు లభించక పోతుండడంతో అయ్యప్ప భక్తులు ఇతర రవాణా మార్గా లను ఎంచుకోవాల్సి వస్తోంది. ప్రతి సంవత్సరం రైల్వే శాఖ శబరిమలైకి అద నపు రైళ్లను నడపుతుంది. అయితే ప్రతి సంవత్సరం ఆ రైళ్లలో కూడా రిజర్వేషన్‌లు లభించని పరిస్థితి నెలకొని ఉంటుంది. రెగ్యులర్ టికెట్‌లతో పాటు తత్కాల్ టికెట్‌ల వైపు దృష్టి కేంద్రీకరిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. కొందరు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నా టికెట్‌లు కొనుగోలు చేస్తున్నారు. ప్రయాణం తేదీ నాటికి బెర్త్ లభించదా అని వారు టికెట్‌లు కొనుగోలు చేస్తున్నారు. నాంపల్లి రిజర్వేషన్ కార్యాలయంలో రిజర్వేషన్‌కు తరలి వస్తుండడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా టికెట్‌లను కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ప్రయాణికులు ఎంచుకుంటున్నారు. శబరిమలైకి వెళ్లేందుకు రైళ్లలో రిజర్వేషన్‌లు లభ్యం కాక పోతుండడంతో అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే వారు తత్కాల్ టికెట్లపైన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ప్రయాణ తేదీకి ఒక రోజు ముందు తత్కాల్ టికెట్‌లను జారీ చేస్తారు. దీంతో ప్రయాణికులు ఉదయం ఎనిమిది గంటలకు కౌంటర్‌లు తెరుస్తుండగా ముం దుగా టికెట్‌లు పొందాలనే తాపత్రయంతో ఉదయం ఆరు గంటల నుంచే రిజర్వేషన్ కేంద్రాల వద్ద వేచి ఉంటున్నారు. తత్కాల్ టికెట్‌లు కొంత సమయంలోనే అయిపోతుండడంతో ముందుగా వెళ్లి టికెట్‌లు కొను గోలు చేసేందుకుగాను ప్రయాణీకులు గంటల తరబడి వేచి ఉంటున్నారు. రైళ్లలో రిజర్వేషన్ లభించని వారు వెయిటింగ్ లిస్ట్‌లో టికెట్‌లను పొంది అత్య వసర కోటా కింద బెర్తులు పొందేందు కు పాటు పడుతున్నారు. అత్యవసర కోటా మంత్రులు, ఎంపీలు, రైల్వే బోర్డు సభ్యులకు కేటాయిస్తారు. కాగా వెయిటింగ్‌లిస్ట్‌లో టికెట్ పొందిన వారు ప్రయాణించే తేదీన అత్యవసర కోటా కింద మంత్రులు, ఎంపీలు, రైల్వే బోర్డు సభ్యుల సిఫారసు లెటర్‌లను సికిం ద్రాబాద్ రైల్ నిలయంలో వేస్తే వారికి బెర్తులు కేటాయిస్తారు. కాగా అత్యవసర కోటా కింద సీట్లను కేటాయించుకునేందుకు ప్రయాణికులు మంత్రులు, ఎంపీ కార్యాలయాల వద్ద సిఫారసు లెటర్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

బీకేగూడలో శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు



25 మంది మనవళ్ళు, మనవరాళ్ళే కాకుండా 5 మంది ముని మనవళ్ళ సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న ఈశ్వరమ్మ

అమీర్‌పేట్,(నమస్తే తెలంగాణ): నాలుగు తరాల ప్రతినిధులు తన పుట్టిన రోజు వేడుకలు జరుపుతుండడంతో ఆ శతాధిక వయోధికురాలి కళ్ళల్లో ఆనందం వెలుగు చూసింది. బీకేగూడ బతుకమ్మ చౌరస్తాలో నివాసముంటున్న ఈ. ఈశ్వరమ్మకు తన పిల్లలు జరిపిన పుట్టిన రోజు వేడుకలు ఆ ఇంట్లో ఆనందాన్ని నింపాయి. రంగారెడ్డి జిల్లా రెవెన్యూ విభాగం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ రెండు సంవత్సరాల క్రితమే మృతి చెందిన ఈ. లక్ష్మారెడ్డి సతీమణి ఈ .ఈశ్వరమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా.. వారికి 25 మంది పిల్లలు.. వారి పిల్లలకు 5 మంది పిల్లలున్నారు. ఆ విధంగా తన 25 మంది మనవళ్ళు, మనవరాళ్ళే కాకుండా 5 మంది ముని మనవళ్ళ సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న ఈశ్వరమ్మ ఇప్పటి ఎంతో చురుగ్గా ఉంటారు. తన పూజలు, భక్తి పాటలు పాడుకుంటూ... తనపనులు తానే చేసుకునే తమ తల్లి ఇప్పటికీ చక్కటి ఆరోగ్యం, కంటి చూపు, కలిగి ఉందని చెప్పారు. పెన్షన్ డబ్బులు తీసుకుంటున్న ఈశ్వరమ్మ ఇప్పటికీ ఎంతో హుషారుగా అందరిని పేరుపేరునా పలకరిస్తుంది.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి


షాద్‌నగర్‌టౌన్: రెడ్‌క్రాస్ అనాథ శరణాలయంలో న్యూ ఇయర్ కేక్‌ను విద్యార్థులతో కలిసి కట్ చేస్తున్న ఎంఈఓ శంకర్‌రాథోడ్

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN M CUBE - అత్తాపూర్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN రాధిక- కాప్రా
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టీ చింతల్
CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
TIVOLI టివోళి - సికింద్రాబాద్
Cinetown సినీటౌన్ - మియాపూర్
Cinepolis మంజీరామాల్-కూకట్‌పల్లి
Cinepolis CCPL-మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్‌2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్‌లలో... VKA FILMS

SUPER HIT... విజయవంతమైన 2వ వారం



శాంతి 70 MM A/C నారాయణగూడ
11.15, 2.15, 6.00, 9.00 PM

అర్జున్ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30 | రాజధాని కాంప్లెక్స్ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15 | వైజయంతి-నాచారం 11.00, 2.00, 6.00, 9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00, 2.00, 6.00, 9.00 | ప్రశాంత్ -సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00 | సత్యం - అమీర్‌పేట్ 11.30, 2.30, 6.30, 9.30

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.50, 1.45, 4.40, 7.40, 10.30PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50, 1.45, 4.50, 7.40, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.50, 1.50, 4.50, 7.40, 10.30 PM
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.30, 3.00, 8.30, 11.00 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.10, 4.30, 7.45PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.10, 1.35, 4.25, 5.00, 7.55, 10.50PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.10, 1.35, 4.25, 5.20, 8.10, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.00, 11.00, 12.50, 1.35, 4.25, 7.40, 8.00, 10.30, 10.50PM

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM, 6.15PM
ASIAN రాధిక- కాప్రా 1.50, 4.45, 7.40, 10.30 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.30, 6.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 12.50, 4.50, 7.40, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL – కాచిగూడ 10.15, 1.15, 4.00, 7.20, 10.00PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 9.30, 12.20, 4.45, 7.40, 11.00 PM
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.40, 12.20, 4.30, 6.40, 7.20, 9.30PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 9.35, 12.20, 1.35, 5.00, 7.50 PM

CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.00, 2.15, 6.00, 9.30
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 2.00, 9.00 PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 2.00, 4.45, 10.40PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30, 1.15, 4.30, 7.30, 10.15PM
Cinetown సినీటౌన్ - మియాపూర్ 2.30, 6.15, 9.30PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45, 7.15, 10.15PM

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 1.50, 4.45, 7.40, 10.25PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.20, 2.10, 5.00, 7.50, 10.40PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 1.50PM, 7.30PM, 10.20PM
SVC ప్రతిమా - కరీంనగర్
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.45, 1.50, 4.35,7.40, 10.20PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50, 1.45, 4.40, 7.30, 10.20

ASIAN శ్రీదేవి మాల్ – హన్మకొండ
ASIAN గీత – నిజామాబాద్
ఎస్‌2 సినిమాస్- వరంగల్

వరంగల్ జిల్లా
జెమిని కాంప్లెక్స్- వరంగల్
విజయ - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట్
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం జిల్లా
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గా - అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్ జిల్లా
మమత - కరీంనగర్
శ్రీరామ - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి

నటరాజ్ - హుజురాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర - కోరుట్ల

నిజామాబాద్ జిల్లా
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
రామ - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూల్
సత్యలక్ష్మి - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
భువనేశ్వరి - ఐజా

నల్గొండ జిల్లా
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - దేవరకొండ
నవ్య - సూర్యాపేట్
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్ జిల్లా
గంగినేని - మెదక్
సాగర్ డీలక్స్ - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సితార - సంగారెడ్డి
యాదగిరి - గజ్వేల్

రంగారెడ్డి జిల్లా
శాంతామహల్ - తాండూర్ Fully Renovated 2K Digital Projection
శైలజా - వికారాబాద్
సాయికృష్ణ - పరిగి
లక్ష్మి - శంకర్‌పల్లి

రాయచూరు జిల్లా
పూర్ణిమ - రాయచూర్
శరణబసవేశ్వర - సింధనూర్
మల్లిఖార్జున - మాన్వి
పద్మావతి - కర్టగి

స్వప్న కాంప్లెక్స్ -కాటేదాన్ 11.15, 6.00, 9.00PM
రాఘవేంద్ర -మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
సంతోష్ - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.30, 2.30, 6.00, 9.00
నర్తకి - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.15, 2.15, 6.15, 9.15
నాగేంద్ర- కర్మన్‌ఘాట్ 2.00, 3.00, 7.00, 10.00

అంబ - మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30
మెట్రో - బహదూర్‌పురా 11.30, 2.30, 6.30, 9.30
జ్యోతి - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
రంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
SVC మహాలక్ష్మి- కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ- అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సాయిపూజ- సూరారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
సెలెక్ట్- మచ్చబొల్లారం 12.00, 3.00, 7.00, 10.00

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL GLOBAL CINEMAS LLP

నుమాయిష్..షురూ



ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

- సందర్శకులకు ఫ్రీ వైఫై
- ఉచితంగా తాగునీరు
- సే నో టూ ప్లాస్టిక్ బ్యాగ్స్
- అందుబాటులోకి బయో డిగ్రేడబుల్ కవర్లు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు నాంపల్లి ఎగ్జి బిషన్ గ్రౌండ్స్ వేదికగా జరిగే 78వ నుమాయిష్ నూతన ఏడాది తొలి రోజైన సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడి యం శ్రీహరి, ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. తొలిరోజు కావడంతో.. ఎగ్జిబిషన్ మైదానంలో అంతా సందడి వాతావరణం నెలకొంది. స్టాళ్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు కాకపోయినా.. విక్రయాలు అప్పుడే ప్రారంభమయ్యాయి. సందర్శకుల రాక ప్రా రంభం కావడంతో ఎగ్జిబిషన్ మైదానంలో జన సందోహం కనిపించింది. మొత్తంగా 2600 స్టాళ్లను ఏర్పాటు చేయగా, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు 46 రోజుల పాటు విక్రయాలు సాగించనున్నారు. ఎగ్జిబిషన్ సందర్భంగా సందర్శకుల సౌకర్యార్థం ఫ్రీ వైఫై సౌకర్యాన్ని కల్పించారు. పరిమిత సమయం పాటు ఉచితంగా ఇంటర్నెట్‌ను వాడుకునే అవకాశముండగా, తర్వాత మొబైల్ కంపెనీల టారిఫ్‌ను బట్టి ధరలను చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసీటీ) సహకారంతో సందర్శ కులకు ఉచితంగా మంచినీటిని అందించబోతున్నారు. దీని కోసం ఐఐసీటీ ఎగ్జిబిషన్ మైదానంలో 5 వాటర్ కియోస్క్‌లను ఏర్పాటు చేయనుంది. ఇక్కడ ప్యూరిఫై చేసిన తాగునీటిని సందర్శకుల కోసం ఉచితంగా అందించనున్నారు. దీంతో పాటు స్టాళ్లల్లో విక్రయాలు సాగించే వాటర్ బాటిళ్ల ధరలను నియంత్రించారు. లీటర్ వాటర్ బాటిల్‌ను రూ. 20లకే ఇవ్వబోతున్నారు. ఇది వరకు ఇష్టారీతిన ధరలను పెట్టి వసూళ్లు చేయడంతో వీటిని కట్టడిచేయాలని భావించిన నిర్వాహకులు స్టాళ్ల నిర్వహకులను ఒప్పించి.. నిర్ణిత ధరకే నీళ్లసీసాను అమ్మకాలు సాగించేలా చర్యలు తీసుకున్నారు. ఇక ఎగ్జిబిషన్ జరిగే 46 రోజుల పాటు స్వచ్ఛ నుమాయిష్ అభియాన్‌ను నిర్వహించ బోతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికుల సహకారంతో మైదా నాన్ని స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచబోతున్నారు. దీంతో పాటు ఎగ్జిబిషన్‌లో ప్లాస్టిక్ క్యారీ బాగులను నిషేధించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ సంచులను వినియో గించరాదని షరతు విధించారు. కేవలం బయో డిగ్రెడబుల్ సంచులను మాత్రమే వినియోగించాలని స్టాళ్ల నిర్వహకులకు సూచించారు.



రైలులో ప్రయాణిస్తున్న మంత్రి ఈటల, తదితరులు





ప్రఖ్యాత ఫ్యాషన్ ప్రదర్శనలు నిర్వహించే 'ఖ్వాయిష్' స్పెషల్ పొంగల్ ఫెస్టివ్ కలెక్షన్లను నగర ఫ్యాషన్ ప్రియుల కోసం అందుబాటులోకి తేనుంది. ఈ నెల 4వ తేదీ నుండి 6 వరకు హోటల్ తాజ్ కృష్ణాలో జరిగే ఈ ప్రదర్శనలో అత్యుత్తమ డిజైనర్ల చేతుల్లో రూపుదిద్దుకున్న వస్త్రాలను అందుబాటులో ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో ట్రెండ్‌సెట్‌గా నిలిచే విధంగా దేశ నలుమూలలకు చెందిన ప్రఖ్యాత డిజైనర్ల చేతుల్లో రూపుదిద్దుకున్న వస్త్రాలు ఈ ప్రదర్శనలో కొలువుదీరనున్నాయి, ఈ ప్రద్శనలో ఉంచబోతున్న వస్త్రాలను ధరించిన పలువురు మోడళ్ళు అమీర్‌ట్ హోటల్ మారీగోల్డ్‌లో ర్యాంప్‌వాక్ చేశారు. ఆకట్టుకునే రంగులు, డిజైన్లలో ఉన్న ఈ వస్త్రాలు అన్ని వయసుల వారిని ఆకట్టుకుంటాయని నిర్వాహకులు అర్చన దాల్మియా తెలిపారు.

(అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ)



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు మంచి బోధన చేసి జిల్లాలో ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

ఆహ్వానం పలుకుతున్న రాష్ట్రపతి భవన్

- నేట నుంచి 15 వరకు సందర్శకులకు అనుమతి
- పచ్చదనంతో అలరిస్తున్న వనాలు
- ఆకర్షణగా నక్షత్రవాటిక, హేర్బల్ గార్డెన్స్



రాష్ట్రపతి నిలయం

కంటోన్మెంట్ (నమస్తే తెలంగాణ) : సువిశాల స్థలం.. ఆహ్లాదకరమైన వాతావారణం.. పచ్చిక బయళ్లు..అందమైన గోపురాలు.. ఔషధ మొక్కలతో కొలువుదీరిన రాష్ట్రపతిభవన్ సందర్శకులకు ఆహ్వానం పలకనుంది. నేటి నుంచి 15 వరకు గుర్తింపు కార్డు ఉన్న ప్రతి పౌరుడు బొల్లారంలో రాష్ట్రపతి భవన్‌ను సందర్శించి, అందాలను అస్వాదించవచ్చు. పౌరులకు ప్రవేశం ఉచితం. వాటర్ బాటిళ్లు మినహా ఇతర వస్తువులను అనుమతించరు. ఉ..10 గంటల నుంచి సా.. 4 గంటల వరకు సందర్శకులకు అవకాశం కల్పిస్తున్నారు.

అనావాయితీగా : రాష్ట్రపతి శీతాకాలం విడిది అనంతరం అనవాయితీగా ఏటా సందర్శకులకు అనుమతిస్తారు. ఇటీవల శీతాకాల విడిది కోసం ఇక్కడికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వచ్చి వెళ్లారు. దీంతో ప్రతి యేడు మాదిరిగానే ఈ సారి కూడా ప్రజల సందర్శనకు అనమతినిచ్చారు.

భవనం ప్రత్యేకత : రాష్ట్రపతి నిలయాన్ని 76 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 16 గదులతో నిర్మించారు. దర్బార్ హాలు, డైనింగ్ హాలు, సినిమా హాలు, మార్నింగ్ రూమ్ ఇలా విశాలమైన గదులు ఉన్నాయి. ప్రధాన భవంతికి కొంతదూరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వంటగది నుంచి భవనంలోకి వెళ్లేందుకు సొరంగ మార్గం ఉంది. ఇదే ప్రాంగణంలో సుమారు 150 మంది సిబ్బంది నివాసానికి అనువైన క్వార్టర్స్ అందుబాటులో ఉన్నాయి.

ఔషధ వనం : రాష్ట్రపతి భవన్‌లో 2010లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏర్పాటు చేశారు. ఔషధ వనంలో 116 మొక్కలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఐదెకరాల విస్తీర్ణంలో ఔషధ గుణాలు ఉన్న 116 రకాల మొక్కలతో ప్రత్యేక హేర్బల్ గార్డెన్‌ను అందంగా తీర్చిదిద్దారు. ఆయుర్వేదం,యూనానితోపాటు ఇతర ఔషధాలకు వినియోగించే మొక్కలను పార్కులో ఏర్పాటు చేశారు. ఇక్కడ నాటిన ప్రతి ఔషధ మొక్కలో ఒక్కో గుణం దాగి ఉంది. శరీర రుగ్మతలను తొలగించేందుకు ఈ మొక్కలు దోహదపడుతాయని చెబుతుంటారు.

నక్షత్ర వాటిక : రాష్ట్రపతి నిలయంలో నక్షత్ర వాటిక ప్రత్యేక ఆకర్షణగా సందర్శకులను కనువిందు చేయనుంది. 2013 డిసెంబర్‌లో ఈ వాటిక ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మునుపటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారు. ఎకరన్నర స్థలంలో వలయాకారంలో చూడముచ్చటగా తీర్చిదిద్దారు. 27 రకాల నక్షత్రాలు, 9 గ్రహాల పేరుతో మొక్కలను ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి నిలయంలో 76 ఎకరాల స్థలంలో పార్కు విస్తరించి ఉంది. సొరంగమార్గంలో ఏర్పాటు చేసిన వంటశాల, ఉద్యాన వనాలు, పండ్ల తోటలు, పురాతన దేవాలయం, తాజాగా ఏర్పాటు చేసిన నక్షత్ర వాటిక చూడ ముచ్చటగా ఉన్నాయి.

సొరంగ మార్గం : రాష్ట్రపతి డైనింగ్ రూమ్‌కు భోజనాన్ని తీసుకువెళ్లేందుకు ఉపయోగించే సొరంగ మార్గం మరో ప్రత్యేక ఆకర్షణ. దీని పొడవు 50 మీటర్లు. ఇప్పటికీ ఈ మార్గంలోనే వంటశాల నుంచి రాష్ట్రపతికి భోజనం తీసుకువెళుతుంటారు.

పూల తోటలు : రాష్ట్రపతి నిలయంలో పూల తోటలకు ప్రత్యేక స్థానం ఉంది. మొత్తం 17 ఎకరాల్లో 35 రకాల పూల మొక్కలను పెంచుతున్నారు. వీటిలో అరుదైన పూల మొక్కల అందాలు సందర్శకులను అలరిస్తాయి.

ఊడల ఊయల : ఈ భవనం వెనకాల కుడివైపు చెట్లకు వేలాడే ఊడలు పిల్లలకు ఉయ్యాలలూగేందుకు అనువుగా ఉంటాయి. గతేడాది మన రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఈ ప్రాంగణంలోనే నక్షత్ర వనాన్ని ప్రారంభించారు.



రాష్ట్రపతి నిలయంలో ఇటీవల ప్రారంభించిన నక్షత్ర వాటిక

నూతన సంవత్సరం సందర్భంగా

ఆలయాల్లో భక్తుల సందడి

చేవెళ్ల/మొయినాబాద్/షాద్‌నగర్/ఆమనగల్లు/శంకర్‌పల్లి/పెద్దంబర్‌పేట్/అబ్దుల్లాపూర్‌మెట్/కడ్తాల్


మొయినాబాద్: చిలుకూరులో స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులు


కడ్తాల్: మైసమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


పెద్దంబర్‌పేటలో...


ఆమనగల్లు పట్టణంలోని ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బారులుతీరిన భక్తులు


సాయిబృందావనంలో సాయిబాబాకు హారతి ఇస్తున్న అర్చకులు

నూతన సంవత్సరం సందర్భంగా చిలుకూరు బాలాజీ ఆలయానికి 1.10 లక్షల వరకు భక్తులు తరలి వచ్చారు. సోమవారం తెల్లవారుజామున స్వామివారికి ధనుర్మాస ఆరాధన చేశారు. నక్షత్ర హారతి, కుంభ హారతి ఇచ్చారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి అర గంటపాటు గర్భగుడి దర్శనానికి అవకాశమిచ్చారు. 10 గంటలకు భక్తుల తాకిడి పెరుగడంతో మహా ద్వార దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిలుకూరు బాలాజీ ఆలయం ఆస్థాన గాయకుడు ఎస్వీ రవిరాజ్ భక్తి పాటలు ఆలపించి భక్తులను పరవశింపజేశారు. గద్వాల్ ఎమ్మెల్యే డీకే అరుణ కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు, పోలీసులు బారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. బందోబస్తు నిర్వహించిన పోలీసులకు ఆలయ కమిటీ కన్వీనర్ గోపాలకృష్ణ, పూజారి రంగరాజన్ ధన్యవాదాలు తెలిపారు.

చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు అయ్యప్పస్వామి, శివాలయం, కొనగట్టు మల్లన్న, బ్రహ్మగిరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఆలయాలకు తరలివచ్చి కుటుంబసభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణంలోని వేంకటేశ్వస్వామి ఆలయం, శివమారుతీగీ అయ్యప్ప మందిరం, వీరాంజనేయస్వామి దేవాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, సత్యనారాయణస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తమకు ఏడాదంతా మంచి జరుగాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఆమనగల్లులోని వేంకటేశ్వర, ఆంజనేయ, అయ్యప్ప ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని మైసమ్మ దేవతను భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తమ వాహనాలకు పూజలు చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. సంఘీ టెంపుల్‌ను దర్శించి పూజలు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం త్రిశక్తి ఆలయం, లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, కట్టమైసమ్మ, సరళమైసమ్మ, తదితర ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. శంకర్‌పల్లిలోని విఠలేశ్వర హనుమాన్, గీతామందిరం, వీరాంజనేయ, సాయిబాబా, చందిప్ప మరకత శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.


శంకర్‌పల్లి: చందిప్ప మరకత శివాలయంలో భక్తుల ప్రదక్షిణలు


షాద్‌నగర్: ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


మొయినాబాద్: చిలుకూరులో తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు


సాయి బృందావనంలో యువత సందడి


ఆమనగల్లు : ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన పలువురు ఎంపీడీఓలు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మంత్రిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపినవారిలో కలెక్టర్ రఘునందన్‌రావు, సీఈఓ రాజేందర్‌రెడ్డి, డీబీసీ ప్రవీణ్‌రావు, ఎమ్మెల్యే యాదయ్య ఉన్నారు.


మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ రఘునందన్‌రావు


మంత్రి మహేందర్‌రెడ్డికి బొకే అందజేస్తున్న ఎంపీ బీబీ పటేల్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సునీల్‌శర్మ


మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ సునీతారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఇన్‌చార్జి జడ్పీ సీఈఓ రాజేశ్వర్‌రెడ్డి




చేవెళ్ల: నగరంలో మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యాదయ్య, టీఆర్‌ఎస్ నాయకులు

